

వనం..మనం.. మనఊరి కోసం

RNI/APTEL/26/A3829

ప్రభ మనం

TELUGU DAILY తెలుగు డైలీ

Gmail: prabhamanam@gmail.com



విలేకరులు కావలెను.

WANTED... WANTED...

ఆంధ్ర, తెలంగాణ నుండి వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక ప్రభ మనం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జీలు,పీసీ ఇంఛార్జీలు మరియు మండల విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

ఎడిటర్: వి. లింగమూర్తి

9000367833, 8074937223



కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 37 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | గురువారం 25- 06 - 2026


## తెలంగాణలో జనసేన జోరు



- భారీ చేరికల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్
- తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టిన పవన్ కల్యాణ్
- తెలంగాణ జాయినింగ్స్ కమిటీ ఏర్పాటు
- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ - మిగతా 2 లో

## అందుకే విద్యాశాఖను ఎంచుకున్నా

**విద్యార్థులు చదవకపోతే సీఎం నాకు మైనస్ మార్కులు వేస్తారు: మంత్రి లోకేశ్**



- సంస్కరణలు పూర్తయ్యాయని, ఇక ఉపాధ్యాయులు బోధనపైనే శ్రద్ధ పెట్టాలని సూచన
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమష్టి కృషితో ఏపీ మోడల్ విద్యను సాధిద్దామని పిలుపు
- లీప్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు నేరుగా తనతో సమస్యలు పంచుకోవచ్చని వెల్లడి
- కొక్కిలిగడ్డ హైస్కూలులో రూ.1.4 కోట్లతో నిర్మించిన నూతన భవనాల ప్రారంభోత్సవం

సమాజంలో మార్పు తీసుకురావాలనే బలమైన ఆకాంక్షతోనే తాను అత్యంత సవాలుతో - మిగతా 2 లో

# జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభం

- తొలి బంగారం రాష్ట్రంలోని జ్యువెలరీ సంస్థలకు అందించిన చంద్రబాబు
- కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గనుల ప్రాజెక్టు ప్రారంభం
- ప్రాజెక్టును ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- తొలి బంగారాన్ని రాష్ట్రంలోని జ్యువెలరీ సంస్థలకు అందజేత
- ఏపీలో ఉత్పత్తి అయ్యే బంగారం ఇక్కడే విక్రయిస్తామన్న జియోమైసూర్



2లో

స్థానిక యువతకు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సీఎం

కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గనుల ప్రాజెక్టు బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును ప్రారంభించి, ఇక్కడ ఉత్పత్తి అయిన తొలి బంగారాన్ని రాష్ట్రంలోని జ్యువెలరీ సంస్థలకు అందించారు. మన రాష్ట్రంలో వెలికితీసిన వనరుల




ప్రయోజనాలు మన రాష్ట్రంలోని వారికే దక్కాలనే

## ఉద్యోగులకు రేవంత్‌రెడ్డి బంపర్ గిఫ్ట్

- రూపాయి ప్రీమియం లేకుండా రూ.1.2 కోట్ల ఉచిత బీమా!
- దాదాపు 10 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత ప్రమాద బీమా పథకం
- అధికారికంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- గురువారం మధ్యాహ్నం రవీంద్రభారతిలో 14 బ్యాంకులతో ఒప్పందం
- ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.1.2 కోట్లు, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.2 కోట్ల వరకు పరిహారం
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక సిబ్బందికీ బీమా




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలలో ఆర్థిక భద్రతను పెంపొందించే దిశగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం - మిగతా 2 లో

## హైదరాబాద్ లోని ఒక ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు

- నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్‌కు వెళ్లే ప్రధాన రహదారికి ట్రంప్ పేరు
- ట్రంప్ పేరుకు సైబరాబాద్ నగరపాలక సంస్థ గ్రీన్ సిగ్నల్
- డొనాల్డ్ ట్రంప్ ఎవెన్యూగా నామకరణం చేస్తూ తీర్మానం



హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్‌కు వెళ్లే ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టేందుకు సైబరాబాద్ నగరపాలక సంస్థ (జవీజ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడు కార్పొరేషన్ల - మిగతా 2 లో

## తెలంగాణలో హిట్లర్ పాలన

**ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్**

- తెలంగాణలో హిట్లర్ తరహా పాలన సాగుతోందన్న హరీశ్ రావు
- ఖమ్మంలో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తోందని ఆరోపణ
- మంత్రి పొంగులేటి ల్యాండ్ గ్రాబర్‌గా మారారంటూ తీవ్ర విమర్శ
- రైతు ఆశీర్వాద సభను క్షమాపణ సభగా మార్చాలని డిమాండ్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హిట్లర్ తరహా పాలన సాగిస్తోందని, ఖమ్మం జిల్లాలో పేదల ఇళ్లను కూల్చివేస్తూ దమనకాండకు పాల్పడుతోందని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేదలకు రక్షణగా - మిగతా 2 లో

## మమతా బెనర్జీకి మరో షాక్

**బెంగాల్ సీఎం సువేందును పొగిడిన మహువా మొయిత్రా!**



- సువేందుతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్న మహువా మొయిత్రా
- గతంలో తనకు సువేందు అండగా నిలిచిన సందర్భాలను గుర్తుచేసుకున్న మహువా
- టీఎంసీ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో ఈ వ్యాఖ్యలతో రాజకీయంగా కలకలం

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) - మిగతా 2 లో

## ఉక్రెయిన్‌కు భారత సైన్యాన్ని పంపాలని వాన్స్ ప్రతిపాదన

- ఉక్రెయిన్‌లో భారత దళాలపై అమెరికాలో చర్చ
- జేడీ వాన్స్ భారత్ పేరును ప్రతిపాదించినట్లు వెల్లడి
- ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించినట్లు పుస్తకంలో ప్రస్తావన
- "భారతీయులు అలాంటి పని చేయరు" అని ట్రంప్ వ్యాఖ్య
- ఉక్రెయిన్‌పై శాంతి చర్చలకే భారత్ మద్దతు



ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల సమయంలో భారత సైన్యాన్ని శాంతి పరిరక్షక దళంగా పంపాలన్న ప్రతిపాదన ఓ దశలో అమెరికా అత్యున్నత స్థాయిలో చర్చకు వచ్చినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే ఆ ఆలోచనను అధ్యక్షుడు ట్రంప్ వెంటనే పక్కన పెట్టినట్లు తాజాగా విడుదలైన ఓ పుస్తకం వెల్లడించింది. అమెరికా జర్నలిస్టులు మ్యాగీ హాబర్‌మన్, జోనాథన్ స్వాన్ రాసిన 'రెజీమ్ ఛేంజ్: ఇన్‌సైడ్ ది ఇంపీరియల్ ప్రెసిడెన్సీ ఆఫ్ డొనాల్డ్ ట్రంప్' పుస్తకంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కొన్నిరోజులకే వైట్‌హౌస్‌లో జరిగిన కీలక సమావేశంలో - మిగతా 2 లో

## తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలాఖరు వరకు విస్తారంగా భారీ వర్షాలు

- 30వ తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు
- తెలంగాణలో 5 డిగ్రీల వరకు తగ్గనున్న ఉష్ణోగ్రతలు
- నేడు కోస్తాంధ్రలో, 28-30 మధ్య దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు
- తెలంగాణలోని 8 జిల్లాలకు ఎల్లో అలెర్ట్



2లో

ఎండలు, ఉక్కపోతలతో ఇబ్బంది పడుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది. రాబోయే వారం రోజుల పాటు (జూన్ 30 వరకు) రెండు రాష్ట్రాలలోనూ నైరుతి రుతుపవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి, హైదరాబాద్



## ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఆహ్వానం

**స్వయంగా లేఖ రాసిన ఇరాన్ అధ్యక్షుడు!**

- ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఇరాన్ ఆహ్వానం!
- అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాసిన వైనం
- జులై 4 నుంచి అంత్యక్రియల కార్యక్రమాలు
- జులై 9న మష్హాద్‌లో ఖననం

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరుకావాలని భారత ప్రధాని మోదీని ఇరాన్ - మిగతా 2 లో

## జొన్నగిరిలో స్వర్ణ కాంతులు

- దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బంగారు గనిని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- కర్నూలు జిల్లా జొన్నగిరిలో దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని ప్రారంభం
- ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రాజెక్టు ప్రారంభోత్సవం
- ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి లక్ష్యంగా కార్యకలాపాలు
- ఈ గని ద్వారా రాష్ట్రానికి రాయల్టీ రూపంలో ఏటా రూ.144 కోట్ల వరకు ఆదాయం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 600 మందికి ఉపాధి అవకాశాలు



2లో

ఆంధ్రప్రదేశ్‌లో నూతన స్వర్ణయుగం ఆవిష్కృతమైంది. కర్నూలు జిల్లా, తుగ్గలి మండలం, జొన్నగిరిలో ఏర్పాటు చేసిన దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బంగారు గనిని ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి భారీగా ఆదాయం రావడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. జియోమైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (+మీ×) సుమారు రూ. 405 కోట్ల పెట్టుబడితో ఈ గనిని అభివృద్ధి చేసింది. 70 ఏళ్ల తర్వాత భారతదేశంలో సమీకృత ప్రాసెసింగ్ యూనిట్‌తో ఏర్పాటైన తొలి ప్రైవేట్ బంగారు గని ఇదే కావడం గమనార్హం. జొన్నగిరి, ఎర్రగుడి, పగిదిరాయ్ గ్రామాల పరిధిలో 597.82 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ ఓపెన్-పిట్ గని విస్తరించి ఉంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో

## 140 కోట్ల బ్యారెళ్ల నిల్వలున్నా తప్పని తిప్పలు


**చైనా ఇంధన భద్రతకు హెచ్చరికగా హర్మూజ్ సంక్షోభం!**



- అమెరికా-ఇరాన్ మధ్య 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం
- చైనా ఇంధన సరఫరాకు తాత్కాలికంగా తొలగిన ఆటంకాలు
- చైనా ముడి చమురు దిగుమతుల్లో సగం హర్మూజ్ జలసంధి నుంచే
- భారీ చమురు నిల్వలు, రష్యా దిగుమతులతో నెట్టుకొస్తున్న డ్రాగన్

అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం.. ప్రపంచంలోనే అత్యధికంగా ముడి చమురును - మిగతా 2 లో

# తెలంగాణలో జనసేన జోరు


23-06-2026

జనసేన పార్టీలో చేరికల సమన్వయానికి తెలంగాణ జాయినింగ్స్ కమిటీ

• 7 మంది సభ్యులతో తెలంగాణ కమిటీ ఏర్పాటు

జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్న ఇతర పార్టీల నేతలు, విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా జాయినింగ్స్ కమిటీని నియమించాము. 7 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారి చేరికలను సమన్వయం చేస్తుంది.
ఈ కమిటీలో
ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్
డా. గడల శ్రీనివాస్ ( Ex తెలంగాణ రాష్ట్ర మెడికల్ డైరెక్టర్)
గొట్టిముక్కల నరేష్ రెడ్డి
అబ్దుల్ హనీఫ్
అల్లాడి తనీష్
చిరాగ్ ప్రజీత్ గౌడ్
మేదూరి సరస్వతి ( Ex తెలంగాణ రాష్ట్ర DCP) సభ్యులుగా ఉంటారు.

- జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం, తెలంగాణ.

మొదటిపేజీ తరువాయి – ఇప్పుడు పొరుగు రాష్ట్రమైన తెలంగాణపై తన ఫోకస్ పెంచింది. తెలంగాణలో పార్టీ ఉనికిని చాటడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసేందుకు జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాచరణ మొదలుపెట్టారు. రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ఇతర పార్టీల నుండి వచ్చే వలసలను సమన్వయం చేయడానికి ఏడుగురు సభ్యులతో కూడిన 'తెలంగాణ జాయినింగ్స్ కమిటీ'ని అధికారికంగా నియమించారు. పార్టీ భావజాలానికి ఆకర్షితులవుతున్న విద్యావంతులు, సామాజికవేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్/ఐపీఎస్ అధికారులు, తటస్థులను లైన్‌లోకి తెచ్చే బాధ్యతను ఈ ఏడుగురు సభ్యులకు అప్పగించారు.

తెలంగాణ జాయినింగ్స్ కమిటీ సభ్యులు:
ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్
డా. గడల శ్రీనివాస్ (తెలంగాణ రాష్ట్ర మాజీ మెడికల్ డైరెక్టర్)
గొట్టిముక్కల నరేష్ రెడ్డి
అబ్దుల్ హనీఫ్
అల్లాడి తనీష్ (సినీ నటుడు)
చిరాగ్ ప్రజీత్ గౌడ్
మేదూరి సరస్వతి (తెలంగాణ రాష్ట్ర మాజీ డీసీపీ)

తెలంగాణ వ్యాప్తంగా వస్తున్న చేరికల విజ్ఞప్తులను ఈ జాయినింగ్స్ కమిటీ మొదట క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ తర్వాత ఆ రిపోర్టులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి క్లియరెన్స్ చేసి, నేరుగా అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తారు. అనంతరం పవన్ ఇచ్చే దిశా నిర్దేశం మేరకు త్వరలోనే హైదరాబాద్ వేదికగా భారీ ఎత్తున చేరికల కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించనున్నారు.

# జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభం








మొదటిపేజీ తరువాయి – లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా, తొలి విడత బంగారాన్ని వాసవీ జ్యూయలర్స్, సాయి సంతోష్ జ్యుయలర్స్, మధుమూర్తి జ్యుయలర్స్, ఎమరాల్డ్ జ్యుయలర్స్ సంస్థలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అందజేశారు. ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్న జియోమైసూర్ సంస్థ, ఇక్కడ వెలికితీసిన బంగారాన్ని రాష్ట్రంలోని వ్యాపారులకే విక్రయిస్తామని స్పష్టం చేసింది. స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు చేకూరేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ కార్యక్రమానికి ముందు, మైనింగ్ ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేందుకు మహిళలు, యువతకు శిక్షణ ఇచ్చే సిమ్యులేటర్ కేంద్రాన్ని సీఎం సందర్శించారు. అనంతరం, ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఆ తర్వాత జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ ప్రాజెక్టుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# హైదరాబాద్ లోని ఒక ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు

మొదటిపేజీ తరువాయి – ప్రత్యేక అధికారి, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ అధ్యక్షతన మాదాపూర్‌లోని సీఎంసీ **(Cyberabad Municipal Corporation)** కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గచ్చిబౌలిలోని క్యూ-సిటీ కూడలి నుంచి ఐఆర్‌డీఏ కూడలి వరకు ఉన్న కీలక రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేస్తూ సీఎంసీ తీర్మానం చేసింది. దీనికి సంబంధించిన అఫీషియల్ ప్రపోజల్‌ను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది. అమెరికా కాన్సులేట్ పక్కనే ఈ రోడ్డు ఉండటం, అంతర్జాతీయంగా హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచే వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లీగల్ డెసిషన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సీఎంసీ పరిధి నుంచి హైడ్రాకు రూ.20.60 కోట్ల నిధులు ఇవ్వాలనే ప్రతిపాదనపై ఈ మీటింగ్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మిగిలిన 3 కార్పొరేషన్లలో కూడా ఈ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ అంశం ఇంకా పెండింగులోనే ఉన్నందున, దీనిపై ఒక ఫైనల్ సొల్యూషన్ కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాయాలని జయేశ్ రంజన్ నిర్ణయించారు.


**సమావేశంలో ఆమోదం పొందిన మరికొన్ని కీలక తీర్మానాలు:**

క్రీడా వసతులు: శేరిలింగంపల్లి జోన్‌లోని ఐదు ప్రధాన ప్రాంతాల్లో సీఎస్సార్ **(CSR)** నిధులు, పీపీపీ **(PPP)** పద్ధతిలో ఆధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల డెవలప్‌మెంట్.

గిగ్ వర్కర్లకు గుడ్ న్యూస్: అమెజాన్ **(Amazon)** సంస్థ భాగస్వామ్యంతో డెలివరీ బాయ్స్, గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా 'ప్రాజెక్ట్ ఆశ్రయ్ – రెస్ట్, వెల్‌నెస్ కేంద్రాలు' ఏర్పాటు.

శ్మశానవాటిక ఆధునికీకరణ: రూ.3 కోట్ల బడ్జెట్‌తో మాదాపూర్‌లోని శ్మశానవాటికను మరింత అభివృద్ధి చేయడం. వ్యర్థాల క్లియరెన్స్: ఐకియా **(IKEA)** స్టోర్ సమీపంలో పేరుకుపోయిన భారీ నిర్మాణ వ్యర్థాల కుప్పలకు శాస్త్రీయంగా పరిష్కారం చూపేందుకు ఒక స్పెషల్ కన్సల్టెన్సీ నియామకం. జీడిమెట్ల వార్డు కార్యాలయాన్ని ఎక్సైజ్ శాఖ అవసరాల కోసం కేటాయింపు.

# తెలంగాణలో హిట్లర్ పాలన



మొదటిపేజీ తరువాయి – నిలవాల్సింది పోయి, ల్యాండ్ గ్రాబర్‌గా వ్యవహరిస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. రఘునాథపాలెంలో ఇళ్ల స్థలాల నిర్వాసితులతో నిర్వహించిన సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రఘునాథపాలెం పరిధిలోని సర్వే నంబర్ 218లో 625 నిరుపేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేసి, గృహలక్ష్మి పథకం కింద లబ్ధి చేకూర్చామని ఆయన గుర్తుచేశారు. నిరుపేదలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడితే, ప్రస్తుత ప్రభుత్వం జేసీబీలతో వాటిని కూల్చివేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన చింతకాని మండలంలో నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను 'రైతుల క్షమాపణ సభ'గా మార్చుకోవాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రైతుబంధు చెల్లింపులు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల అంశాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. గత కొంతకాలంగా రెవెన్యూ మంత్రికి వ్యతిరేకంగా భూ, మైనింగ్ సమస్యలపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో హరీశ్ రావు చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# అందుకే విద్యాశాఖను ఎంచుకున్నా

మొదటిపేజీ తరువాయి – కూడుకున్న విద్యాశాఖను ఎంచుకున్నానని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విద్యావ్యవస్థలో సంస్కరణల దశ పూర్తయిందని, ఇకపై ఉపాధ్యాయులు పూర్తిగా బోధన, ఫలితాలపైనే దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు ఒక బృందంగా పనిచేసి దేశంలోనే ఆదర్శవంతమైన 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్'ను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గం, మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో 'పి4' పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ.1.4 కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాలను మంత్రి లోకేశ్ నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గత రెండేళ్లలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు (హార్డ్‌వేర్) గణనీయంగా మెరుగుపర్చామని, ఇప్పుడు అభ్యసన ఫలితాలు (సాఫ్ట్‌వేర్) మెరుగుపర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. "కొక్కిలిగడ్డ హైస్కూలులో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ మినహా అన్ని సౌకర్యాలు కల్పించాం. ఇక మీరు ఫలితాలపై దృష్టి పెట్టాలి. ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేకంగా బ్రిడ్జి కోర్సు మెటీరియల్ అందించి వారి సామర్థ్యాన్ని పెంచాలి. నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి" అని లోకేశ్ సూచించారు.

**ఉపాధ్యాయులతో ప్రత్యక్ష సంప్రదింపులకు 'లీప్ యాప్'**

విధి నిర్వహణలో ఉపాధ్యాయులకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఎంఈఓ, డీఈఓల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, నేరుగా 'లీప్ యాప్' ద్వారా తన దృష్టికి తీసుకురావచ్చని లోకేశ్ భరోసా ఇచ్చారు. వచ్చే నెల 16, 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని, తల్లిదండ్రుల స్మార్ట్‌ఫోన్లలో లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపిన విద్యార్థుల చిత్రాలతో పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం ద్వారా వారిని ప్రోత్సహిస్తున్నామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కొందరు ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మెగా డీఎస్సీని కేవలం 155 రోజుల్లో పారదర్శకంగా పూర్తి చేసి, తమ కలలను సాకారం చేసినందుకు స్కూల్ అసిస్టెంట్ మనీష మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో సౌకర్యాలు మెరుగుపడటంతో ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 39 మంది కొత్తగా చేరారని టీచర్ షర్మిల చెప్పగా, మంత్రి వారిని అభినందించారు. పాఠశాలకు ప్లేగ్రౌండ్, పాల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరగా, త్వరలోనే వాటిని సమకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో 'క్లిక్కర్ టెక్నాలజీ'ని కూడా అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు.

**మీరు చదవకపోతే సీఎం నాకు మైనస్ మార్కులు వేస్తారు!**

అనంతరం 9, 10వ తరగతి విద్యార్థులతో లోకేశ్ సరదాగా ముచ్చటించారు. "దాతల సహకారంతో మీకు అద్భుతమైన భవనాలు సమకూరాయి. మీరు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రి గారు నాకు మంచి మార్కులు వేస్తారు. ఒకవేళ మీరు సరిగా చదవకపోతే ఆయన నాకు మైనస్ మార్కులు వేస్తారు. నా భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది" అని చమత్కరించడంతో విద్యార్థులు నవ్వుల్లో మునిగిపోయారు. విద్యార్థులకు ఇప్పటికే యూనిఫాం, పుస్తకాలు ఇచ్చామని, త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు కూడా అందిస్తామని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత అత్యంత గౌరవనీయులు ఉపాధ్యాయులేనని, వారిని గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలాఖరు వరకు విస్తారంగా భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి –వాతావరణ కేంద్రాలు వెల్లడించాయి. ఈ కాలంలో అనేక ప్రాంతాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు, గంటకు 30 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ విస్తారమైన వర్షాల కారణంగా రాబోయే రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే.. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలతో కూడిన ఉత్తర కోస్తా ప్రాంతాలలో నేడు (24న) అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 29, 30 తేదీలలో ఇక్కడ వర్షాల తీవ్రత మరింత పెరగొచ్చని అంచనా వేస్తున్నారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు వంటి దక్షిణ కోస్తా జిల్లాలలో ప్రారంభంలో మోస్తరు వర్షాలు ఉండి, జూన్ 28 నుండి 30 మధ్య విస్తారంగా భారీ వర్షాలు కురిసే వీలుంది. రాయలసీమ ప్రాంతంలో ఆరంభంలో తక్కువగా ఉన్నప్పటికీ, వారం చివర్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. తెలంగాణలో నేడు (24న) ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ సహా ఎనిమిది జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వారం చివరి నాటికి హైదరాబాద్, రంగారెడ్డితో పాటు దక్షిణ జిల్లాలకు కూడా ఈ వర్షాలు విస్తరించనున్నాయి.

# మమతా బెనర్జీకి మరో షాక్

మొదటిపేజీ తరువాయి – ఎంపీ మహువా మొయిత్రా, రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ నేత సువేందు అధికారిపై ప్రశంసలు కురిపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆయనతో తనకు ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. పార్టీలో తిరుగుబాటు, ఎన్నికల్లో ఓటమితో టీఎంసీ తీవ్ర సంక్షోభంలో ఉన్న తరుణంలో మహువా చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 2014లో లోక్‌సభ టికెట్ దక్కని సమయంలో తాను తీవ్ర నిరాశకు గురై రాత్రంతా ఏడ్చానని, ఆ సమయంలో సువేందు ధైర్యం చెప్పారని, అలాగే 2016 అసెంబ్లీ ఎన్నికల్లో తాను కరింపూర్ నుంచి పోటీ చేసినప్పుడు, సీనియర్ నేతలెవరూ రాకపోయినా సువేందు తన తొలి ర్యాలీలో పాల్గొన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో టీఎంసీ ఓటమి పాలైన విషయం విదితమే. సువేందు అధికారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగా, మమతా బెనర్జీ సైతం పరాజయాన్ని చవిచూశారు. ఎన్నికల అనంతరం టీఎంసీలో సంక్షోభం మరింత ముదిరింది. రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం తమకు సుమారు 60 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని ప్రకటించింది. పలువురు ఎంపీలు కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతు ప్రకటించారు. అయితే, కాంగ్రెస్ పార్టీలో టీఎంసీ విలీనం అవుతుందన్న వార్తల్లోను మహువా మొయిత్రా కొట్టిపారేశారు. మమతా బెనర్జీకి అత్యంత నమ్మకస్తురాలిగా పేరున్న మహువా, ఇప్పుడు ప్రత్యర్థి పార్టీకి చెందిన ముఖ్యమంత్రిని కొనియాడటం పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీసింది.

# ఉద్యోగులకు రేవంత్‌రెడ్డి బంపర్ గిఫ్ట్

మొదటిపేజీ తరువాయి – మరో అద్భుతమైన సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉద్దేశించిన సమగ్ర ఉచిత ప్రమాద బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం 14 ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయనుంది. ఉద్యోగులపై కానీ, ప్రభుత్వ ఖజానాపై కానీ ఎలాంటి ప్రీమియం భారం పడకుండా కేవలం జీతాల ఖాతాలు ఉండే బ్యాంకర్ల భాగస్వామ్యంతోనే ఈ ఉచిత బీమాను అందించడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి కావడం విశేషం. ఈ సరికొత్త బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక సిబ్బందితో కలిపి దాదాపు 10 లక్షల మంది లబ్ధి పొందనున్నారు. బ్యాంక్ ఖాతాల ద్వారా జీతాలు పొందే ప్రతి ఉద్యోగికి ఈ రక్షణ లభిస్తుంది. ఉద్యోగి జీతం పొందే బ్యాంకు నిబంధనలను బట్టి ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం రూ.60 లక్షల నుండి గరిష్టంగా రూ.1.2 కోట్ల వరకు వారి కుటుంబ సభ్యులకు పరిహారం అందుతుంది. ఒకవేళ విమాన ప్రమాదంలో మరణిస్తే ఈ పరిహారాన్ని రూ.2 కోట్లకు పెంచారు. గతంలో సింగరేణి కాలరీస్ కార్మికులకు పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ విధానాన్ని అమలు చేయగా, అక్కడ దురదృష్టవశాత్తు మరణించిన సుమారు 45 మంది కార్మికుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందింది. ఈ పథకం విజయవంతం కావడంతో ప్రభుత్వం ఇప్పుడు దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన క్యాబినెట్ సమావేశంలోనే ఉద్యోగుల ప్రమాద బీమా పథకానికి ఆమోదం లభించింది. ఇప్పుడు పరిపాలనాపరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని ఇది కార్యరూపం దాల్చుతోంది. ఈ బీమాతో పాటు సహజ మరణం సంభవిస్తే (60 ఏళ్ల లోపు) రూ.10 లక్షల టర్మ్ లైఫ్ కవర్ కూడా ఉద్యోగులకు లభించనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్‌జీవో)తో పాటు వివిధ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. రవీంద్రభారతిలో జరిగే ప్రారంభోత్సవానికి ఉద్యోగులందరూ తమ గుర్తింపు కార్డులతో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, జులై మొదటి వారంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించి ఉద్యోగులు, పెన్షనర్లకు క్యాష్‌లెస్ డిజిటల్ హెల్త్ కార్డులను (ఈహెచ్ఎస్) కూడా పంపిణీ చేయడానికి, కొత్త పీఆర్సీ అమలుపై దృష్టి పెట్టడానికి రేవంత్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది.

# ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి – ఆహ్వానించినట్లు సమాచారం. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాసినట్లు తెలుస్తోంది. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. భారత్ ఇప్పటివరకు ఇరాన్-అమెరికా ఉద్రిక్తతల విషయంలో శాంతి, చర్చల ద్వారానే పరిష్కారం కావాలని తన వైఖరిని కొనసాగిస్తోంది. ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జులై 4న ప్రారంభం కానున్నాయి. పలు దశల్లో జరిగే నివాళి కార్యక్రమాల అనంతరం జులై 9న ఆయన స్వస్థలమైన మష్హాద్‌లో ఖననం చేయనున్నారు. టెహ్రాన్, ఖోమ్ నగరాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరిలో జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీ మరణించినట్లు ఇరాన్ ప్రకటించింది. దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌కు సుప్రీం లీడర్‌గా సేవలందించారు. అంత్యక్రియలకు కోట్ల సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తరఫున కూడా ప్రతినిధి బృందం హాజరుకానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇరాన్ అధ్యక్షుడు తనను కూడా ఆహ్వానించారని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

## ఉక్రెయిన్‌కు భారత సైన్యాన్ని పంపాలని వాన్స్ ప్రతిపాదన



మొదటిపేజీ తరువాయి – ఉక్రెయిన్ యుద్ధంపై చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. ఆ సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆసక్తికరమైన సూచన చేసినట్లు పుస్తకం చెబుతోంది. ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ అమలైతే అక్కడ శాంతి పరిరక్షణ కోసం యూరప్‌కు వెలుపల ఉన్న దేశాల సైన్యాన్ని వినియోగించవచ్చా? అని ఆయన ప్రశ్నించినట్లు రచయితలు పేర్కొన్నారు. ఆ సందర్భంలో భారత్ పేరును కూడా ఆయన ప్రస్తావించినట్లు తెలిపారు. అయితే ఈ ప్రతిపాదనపై ట్రంప్ నవ్వుతూ స్పందించినట్లు పుస్తకంలో ఉంది. "భారతీయులు అలా చేయలేరు. అలాంటి వ్యవహారాల కోసం ఖర్చు పెట్టరు" అని ఆయన వ్యాఖ్యానించినట్లు రచయితలు పేర్కొన్నారు. అదే సమయంలో ప్రధాని మోదీతో తనకు ఉన్న స్నేహాన్ని కూడా ట్రంప్ ప్రస్తావించినట్లు పుస్తకం వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ మొదటి నుంచీ ఒకే విధమైన వైఖరిని కొనసాగిస్తోంది. యుద్ధానికి బదులుగా చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పదేపదే చెబుతోంది. 'ఇది యుద్ధాల యుగం కాదు' అని ప్రధాని మోదీ పలుమార్లు స్పష్టం చేశారు. అయితే ఉక్రెయిన్‌కు భారత సైన్యాన్ని పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. అయినా ఈ అంశం భారత్‌లో కూడా చర్చకు వచ్చింది. 2025 ఏప్రిల్‌లో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాట్లాడుతూ కాల్పుల విరమణ అమలైతే పరిమిత స్థాయిలో శాంతి దళాలను పంపే అవకాశాన్ని పరిశీలించవచ్చని అభిప్రాయపడ్డారు. యూరప్ వెలుపల ఉన్న దేశాలు కూడా శాంతి పరిరక్షణలో పాత్ర పోషించవచ్చని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి పరిరక్షణ కార్యకలాపాల్లో భారత సైన్యానికి విశేష అనుభవం ఉంది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో దక్షిణ సూడాన్, సోమాలియా, లెబనాన్ వంటి దేశాల్లో భారత బలగాలు గతంలో సేవలందించాయి. అయినప్పటికీ ఉక్రెయిన్ విషయంలో అలాంటి ప్రతిపాదన ఎప్పుడూ చర్చకు రాలేదు.

# 140 కోట్ల బ్యారెళ్ల నిల్వలున్నా తప్పని తిప్పలు

మొదటిపేజీ తరువాయి – దిగుమతి చేసుకునే చైనాకు పెద్ద ఊరటనిచ్చింది. ఈ ఒప్పందంలో భాగంగా హార్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం, తదుపరి చర్చల కోసం 60 రోజుల గడువు ఇవ్వడం వల్ల చైనాకు ఇంధన సరఫరా ఇబ్బందులు తాత్కాలికంగా తొలిగాయి. అయినప్పటికీ, ఈ అంతర్జాతీయ వివాదం వల్ల చైనా ఆర్థిక వ్యవస్థ భారీ ముప్పును ఎదుర్కొంటోందని, ఈ యుద్ధం కారణంగా డ్రాగన్ కంట్రీ ఆర్థికంగా నష్టపోయిన దేశాల జాబితాలోకి జారుకుంటోందని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధి మూసివేత వల్ల చమురు, ద్రవీకృత సహజ వాయువు (ఎన్ఎన్‌జీ) రవాణా పూర్తిగా స్తంభించింది. చైనా వార్షిక ముడి చమురు దిగుమతుల్లో, ఇంధన సరఫరాలో దాదాపు సగం వాటా ఈ ఇరుకైన జలమార్గం గుండానే సాగుతుంది. చైనా తన వ్యూహాత్మక నిల్వలను ఉపయోగించి స్వల్పకాలిక నష్టాలను తగ్గించుకున్నప్పటికీ, ఉత్పాదక రంగంపై ఆధారపడే ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ ఉద్రిక్తతలు పెద్ద సవాలుగా మారాయి.

**చైనాపై పడిన ప్రభావం ఎంత?**

చైనా తన ముడి చమురులో దాదాపు 50 శాతాన్ని హార్మూజ్ జలసంధి ద్వారానే దిగుమతి చేసుకుంటుంది. దీని మూసివేత వల్ల చైనాలోని రవాణా, పెట్రోకెమికల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, ఎగుమతి రంగాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఇంధన ధరల పెరుగుదల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చైనా వస్తువులకు డిమాండ్ తగ్గింది. ఇప్పటికే దేశీయంగా వినియోగదారుల నమ్మకం తగ్గడం, రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యలు ఎదుర్కొంటున్న చైనాకు ఈ అంతర్జాతీయ ఉద్రిక్తతలు అదనపు భారంగా మారాయి. అయితే, ఈ సంక్షోభాన్ని చైనా కొంతవరకు తట్టుకోగలిగింది. చైనా వద్ద దాదాపు 1.2 నుండి 1.4 బిలియన్ బ్యారెళ్ల వ్యూహాత్మక చమురు నిల్వలు ఉన్నాయి. ఇవి ఆ దేశానికి నాలుగు నెలల పాటు సరిపోతాయి. వీటితో పాటు రష్యా నుండి చమురు దిగుమతులను పెంచడం, దేశీయ బొగ్గు నిల్వలు, పునరుత్పాదక ఇంధనంపై ఆధారపడటం వల్ల చైనా తక్షణ ప్రమాదం నుండి బయటపడింది.

**60 రోజుల గడువు – భవిష్యత్తు వ్యూహం**

జూన్ మధ్యలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం వల్ల రవాణా రంగానికి స్థిరత్వం లభించింది. ఇరాన్ అణు కార్యక్రమం సహా పలు వివాదాస్పద అంశాలను పరిష్కరించడానికి ఈ 60 రోజుల సమయం అత్యంత కీలకంగా మారింది. జపాన్ లేదా దక్షిణ కొరియా వంటి ఇతర చమురు దిగుమతి దేశాలతో పోలిస్తే చైనా ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నప్పటికీ, ఒకే సముద్ర రవాణా మార్గంపై ఆధారపడటం ఎంత ప్రమాదకరమో డ్రాగన్ దేశానికి అర్థమైంది. దీంతో రష్యా, మధ్య ఆసియా దేశాల నుండి భూమార్గం ద్వారా వచ్చే పైప్‌లైన్లను విస్తరించడం, ఎల్ఎన్‌జీ టెర్మినల్స్‌ను పెంచడం, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వాడకాన్ని వేగవంతం చేయడంపై చైనా ఇప్పుడు మరింతగా దృష్టి సారిస్తోంది. ఇండస్ట్రియల్ వృద్ధి, ఇంధన భద్రత సాధించాలనే చైనా ఆశయాలకు ఈ అంతర్జాతీయ అస్థిరత ఒక హెచ్చరికగా మారింది.

## జొన్నగిరిలో స్వర్ణ కాంతులు

మొదటిపేజీ తరువాయి – (2026-27) ఈ గని నుంచి సుమారు 400 కిలోల బంగారం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రానున్న కాలంలో ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏటా ఒక టన్ను (1000 కిలోలు)కు పెంచనున్నారు. ఇక్కడ మొత్తం 12 టన్నుల బంగారు నిక్షేపాలు ఉన్నాయని అంచనా. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 300, పరోక్షంగా మరో 300 మందికి ఉపాధి లభించనుంది. ఈ గని కార్యకలాపాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో భారీ ఆదాయం అందనుంది. తొలి ఏడాది సుమారు రూ. 57 కోట్లు, పూర్తిస్థాయి ఉత్పత్తి ప్రారంభమయ్యాక ఏటా రూ. 144 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా. ఈ ఆదాయంతో పాటు డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ద్వారా స్థానిక ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌లో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జొన్నగిరి ప్రాంతానికి 'స్వర్ణగిరి' అని పేరు మార్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. భారత్ ఏటా భారీగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో, దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు జొన్నగిరి గని ఒక చిన్న ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. హంద్రీనీవా కాలువ నుంచి 18 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా నీటిని సేకరించి, ఇక్కడే బంగారాన్ని శుద్ధి చేసి బంగారు కడ్డీల రూపంలో రిఫైనరీలకు పంపనున్నారు. కేంద్ర ప్రభుత్వ మైనింగ్ సంస్కరణల ఫలితంగా ఈ ప్రాజెక్టు సాకారమైంది.

మనం
గురువారం 25- 06 - 2026

# కొలిచిన వారికి కొంగు బంగారమే

- ఆ.. హిమాం ఖాసిం సాహెబ్ తాత...!!
- కంభళదిన్నె గ్రామంలో ఘనంగా చిన్న సరగేస్
- మంగళవారం వేకువ జాము నుండే సావారి సరగేస్..
- గ్రామంలో తప్పేళ్ల కొట్టుకుంటూ
- అలాయి ఆడుతున్న చిన్నారులు...
- రాష్ట్ర నలుమూలల నుండి
- తరలివచ్చిన భక్తులు..
- ఇమామ్ కాసిం సాహెబ్ తాతకు స్వాగతం పలికిన గ్రామ ప్రజలు









**పెద్దకడబూరు జూలై 24,ప్రభ మనం,న్యూస్:** మండల పరిధిలోని కంభళదిన్నే గ్రామంలో మంగళవారం వేకువ జాము నుండే ఇమామ్ ఖాసీం సాహెబ్ తాత చిన్న సరగెస్ ను అత్యంత భక్తిశ్రద్ధలతో కులమతాలకు అతీతంగా ప్రారంభమయ్యాయి.మొహరం పండుగ మొదటి రోజును పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.పూర్వం నుండి వస్తున్న ఆచారం ప్రకారం, మొక్కుబడులు ఉన్న భక్తులు పులి వేషాలు ధరించి గ్రామంలో సందడి చేస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా హస్నాద్ మహమ్మద్ తాత దేవుని స్మరిస్తూ.. గొర్రెల వేషధారణలతో గ్రామ వీధుల్లో ఊరేగింపుగా సాగారు. కులమతాలకు అతీతంగా,హిందూ ముస్లింలు అందరూ కలిసికట్టుగా ప్రతి ఇంటి వద్ద దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ వేషధారణలో ఘనంగా గ్రామ ప్రజలు ద్వారా ఆకట్టుకున్నాయి. గ్రామంలో కాసిం సాహెబ్ తాత ఉదయం 3:00 గంటల నుండి డప్పు వాయిద్యాలతో ప్రతి వీధి ఇంటి గడప తిరిగి తమ మొక్కలను తీర్చుకొని తన మసీదు నందు ఆసీసులై తన ఆశీస్సులను గ్రామంపై అలాగే గ్రామ ప్రజలు పంటలపై సమృద్ధిగా పంటలు పండాలని ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఇచ్చారు.

**ఇమామ్ కాసిం సాహెబ్ తాత ప్రత్యేక మహిమలు ....!!**

మా ఇమామ్ కాసిం తాతను మా ముత్తాతల వంశ పర్యపరంగా 166, సంవత్సరాలుగా ఆనవాయితీగా పిర్ల దేవున్ని పడుతున్నామని తెలిపారు.మా ముత్తాత రాజవలి సాబ్ సయ్యద్,ఆయన కుమారుడు ఉసేని సయ్యద్, ఉసేనీ సయ్యద్ కుమారుడు, రాజముల్లా సాబ్. కుమారుడు అయినటువంటి కాసిం సాహెబ్ తాత అని గ్రామ ప్రజలు తెలిపారు.అలాగే బుధవారం ఉదయం పూర్వికులు కుమారులు హసన్ అమ్మద్ సయ్యద్ రాత్రి నుండే తమ భుజాలపై మోసుకొని ప్రతి ఇంటి గడపకు వేళ్లి ఉదయం సావారి సరిగేస్ గ్రామ ప్రజల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియజేశారు. చుట్టుపక్కల,గ్రామాల నుండే కాక రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక అశీస్సులు పొందుతారని తెలిపారు.మరియు కొలిచిన వారికి కొంగుబంగారమై అనునిత్యం ఆయన సేవలు చేసిన వారికి సంతానం, సౌభాగ్యం కల్పించే వారిని గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా యువకులు తప్పేళ్లు కొట్టుకుంటూ అలాయి ఆడారు. శుక్రవారం సాయంత్రం 4:00గంటల నుండి పీర్ల దేవుళ్ళు నిమజ్జనా కార్యక్రమానికి బయలు చేరుతాయని కాసిం సాహెబ్ తాత,గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి అశేష భక్తులు గ్రామ ప్రజలు పెద్దలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## సర్ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమం

ముమ్మరంగా కొనసాగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం

టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున



**పెద్దకడబూరు జూన్ 24,ప్రభ మనం,న్యూస్:** పెద్దకడుబూరు మండలం పరిధిలో బసలదొడ్డి గ్రామంలో సర్ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమం బూత్ నంబర్లు 188, 189 పరిధిలో బుధవారం ఇంటింటికి వెళ్లి నిర్వహించారు.ఈ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పెద్దకడుబూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున పాల్గొని ఓటరు వివరాల సేకరణ, ధృవీకరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ కన్వీనర్లు లక్ష్మీకాంత్, నరసింహులు,కె.రమేష్,యోహాన్,నరసప్ప, చరణ్ మరియు బిఎల్ఓ ఆంజనేయులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి మ్యాపింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఓటరు జాబితాలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు కావాలని,ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగాలని నాయకులు సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ను విజయవంతం చేయాలి

కుటుంబం లో గొడవలు సహజం

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం , జూన్ ,24,మనం న్యూస్ ;-** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో జరిగే టీడీపీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు సమావేశానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం టీడీపీ మండల కన్వీనర్ పన్నగా వెంకటేష్ స్వామి , బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మాధవరం అమర్నాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి సభ ప్రాంగణానికి ఏర్పాట్లు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో గొడవలు సహాజం అని , అవి కుర్చుని మాట్లిడుకుందామని ఇలాంటి సభలో మాట్లాడడం మంచికాదన్నారు. టిడిపి పార్టీ ఆదేశాలు ప్రకారం అందరూ నడుచుకోవాలన్నారు. అందరూ కలిసి కట్టుగా ఉండి మంత్రాలయం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి తో నిధులు కేటాయించుకుందమన్నారు. 1200 మందికి సభలో అనుమతి ఉందని , త్వరగా , టీడీపీ నాయకులు కార్యకర్తలు సభ ప్రాంగణంలో రావాలన్నారు. ప్రతి ఒక్కరు మై టిడిపి యాప్ మొబైల్ డౌన్లోడ్ చేసుకొని పార్టీ సభ్యత్వం కార్డు ధరించి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాధవరం కృష్ణమోహన్ రెడ్డి , కౌతాళం చెన్నబసప్ప , శివమోహన్ రెడ్డి , ఎల్లారెడ్డి , వట్టెప్ప నరసింహ , సున్నం రఘు , తదితరులు ఉన్నారు.

## ఇల్లు అద్దెకు కావాలంటూ వచ్చి తాళిబొట్టు గొలుసు లాక్కెళ్లిన వ్యక్తి అరెస్ట్..!!

రెండు రోజుల్లోనే కేసు ఛేదించిన పోలీసులు


బంగారు గొలుసు,బైక్ స్వాధీనం..!!

సీసీ కెమెరాలే కీలకం..గొలుసు దొంగ అరెస్ట్..!!

**నంద్యాల, జూన్, 24,ప్రభ మనం,న్యూస్:** నంద్యాల పట్టణం ఇల్లు అద్దెకు కావాలంటూ నమ్మించి ఓ మహిళ మెడలోని బంగారు తాళిబొట్టు గొలుసును లాక్కెళ్లిన వ్యక్తిని నంద్యాల పోలీసులు అరెస్టు చేశారు.అతని వద్ద నుంచి బంగారు గొలుసుతో పాటు నేరానికి వినియోగించిన మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదైన రెండు రోజుల్లోనే నిందితుడిని గుర్తించి పట్టుకోవడం గమనార్హం.

**పోలీసుల వివరాల ప్రకారం..**

నంద్యాల పట్టణంలోని బాలకొండ హాలు వీధికి చెందిన ముమ్మడి చరిత ఇంటికి జూన్ 20న ఓ వ్యక్తి వెళ్లి,పై అంతస్తులో ఖాళీగా ఉన్న ఇంటిని చూపించాలని కోరాడు.ఆమె తాళాలు ఇచ్చి ఇంటిని చూసి రావాలని చెప్పగా,కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి తాళాలు అప్పగించాడు.అనంతరం తాగడానికి నీరు కావాలని అడగడంతో బాధితురాలు ఇంట్లోకి వెళ్లి నీళ్లు తీసుకొచ్చింది. ఈ సమయంలో మహిళను భయభ్రాంతులకు గురిచేసి,ఆమె మెడలోని




బంగారు తాళిబొట్టు గొలుసును లాక్కొని మోటార్ సైకిల్‌పై పరారైనట్లు పోలీసులు తెలిపారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు నంద్యాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు... సీసీ కెమెరాల ఫుటేజీలు,సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు జరిపిన పోలీసులు మంగళవారం సాయంత్రం చెరువుకట్ట ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో అతడే ఈ ఘటనకు పాల్పడినట్లు గుర్తించి అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అరెస్టైన వ్యక్తి తమ్మిశెట్టి శివకృష్ణ (38) సం"గా గుర్తించారు.అతని వద్ద నుంచి బంగారు తాళిబొట్టు గొలుసుతో పాటు నేరానికి ఉపయోగించిన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచినట్లు సమాచారం.

**ఎస్పీ అభినందనలు..!!**

కేసు నమోదైన రెండు రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన వన్‌టౌన్ సీఐ జి.సుధాకర్‌రెడ్డి,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అభినందించారు.

**అప్రమత్తంగా ఉండాలని సూచన..!!**

గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.ఇళ్లకు,అపార్ట్‌మెంట్లకు నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు..

## అభివృద్ధికి నోచుకోని చిన్నకడబూరు గ్రామం

గ్రామ పంచాయతీ భవనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు

ప్రజా సమస్యలు అధికారులుకు పట్టవా

గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ పారిశుధ్య లోపం



**పెద్దకడబూరు జూన్ 24,ప్రభ మనం,న్యూస్:** మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో గ్రామ పంచాయతీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొకొంటున్నారు.తారాపురం పంచాయతీ ఆఫీస్ కు వెళ్లాలంటే 5 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సిందేనని గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే రైతుల సమస్యలు చెప్పుకోవాలనుకుంటే గ్రామానికి రైతు భరోసా కేంద్రం కూడా లేకపోవడం చాలా బాధాకరం . గ్రామ వీధుల్లో త్రాగునీటి పైపులైన్ లు సక్రమంగా లేవని పైపులు తుప్పు పట్టి నీరు కలుసితంగా మారి అనారోగ్యలపాలు అవుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామ ప్రజల సమస్యలపై స్పందించి గ్రామంలో గ్రామ ప్రజలు సుదూర ప్రాంతానికి వెళ్లకుండా గ్రామ పంచాయతి అలాగే రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చెయ్యాలని,త్రాగు నీటి పురాతన లేకేజి పైపులు తొలగించి వాటి స్థానంలో నూతన పైపులను వేసి మరమ్మతులు చేపట్టి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించి డ్రైనేజిలలో పేరుకు పోయిన చెత్త చెదారాలను తొలగించాలని గ్రామ ప్రజలు పత్రికా ముఖంగా అధికారులను గ్రామ ప్రజలు కోరారు.

మనం

గురువారం 25- 06 - 2026

## తుగ్గలిలో వైభవంగా ఇమామ్ కాశీం స్వామి మొహరం వేడుకలు:




**తుగ్గలిజూన్. 24 ప్రభ మనం న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలి లో హిందూ ముస్లిం ఐకమత్యంతో అత్యంత వైభవంగా హిమామ్ కాశీం స్వామి ఊరేగింపు ను గురువారం అర్ధరాత్రి గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహిస్తారు. ఈ వేడుకలు తుగ్గలి గ్రామం మారుమ్రోగేలా భక్తులు తమ ఇళ్ల నుంచి మంగళ వాయిద్యాలతో చక్కెరను సాదివింపులకు తీసుకుని వస్తారు.అలాగే గుండం దగ్గర డప్పుల మోతలతో భక్తులు సావుసెన్ అడుతారు.ఈ వేడుకలను తిలకించడానికి గ్రామ ప్రజలే కాక ఇతర గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు.రాత్రి ఏ ఒక్కరూ నిద్రించకుండా ఈ వేడుకలను తిలకిస్తారు

## రాయలసీమ అభివృద్ధికి స్వర్ణయుగం.. జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు




**తుగ్గలిజూన్ 24 ( ప్రభామనం న్యూస్):** కర్నూలు జిల్లా జొన్నగిరిలో జియో మైసూర్ సర్వీసెస్ - డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గనుల ప్రాంతంలో నిర్వహిస్తున్న తవ్వకాలు, ఖనిజ శుద్ధి ప్రక్రియలను స్వయంగా పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ముడి ఖనిజాన్ని శుద్ధి చేసి బంగారంగా మార్చే ప్రక్రియను పరిశీలించిన సీఎం, ఉత్పత్తి యూనిట్‌లోని వివిధ విభాగాలను సందర్శించారు. బంగారు కణాలు, బంగారు బిస్కెట్లు సహా తుది ఉత్పత్తులను పరిశీలించి వాటి తయారీ విధానంపై ఆరా తీశారు. జియో మైసూర్ సంస్థ చైర్మన్ ప్రభాకరన్, ఎండీ నవీన్ లాల్ చంద్ర తదితరులు మైనింగ్ నుంచి తుది ఉత్పత్తి వరకు జరిగే ప్రతి దశను ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం మైనింగ్ ప్రాంతంలో భారీ వాహనాల నిర్వహణ కోసం మహిళలు, యువతకు శిక్షణ ఇస్తున్న సిమ్యులేటర్ ట్రైనింగ్ కేంద్రాన్ని సీఎం సందర్శించారు. అక్కడ అందిస్తున్న శిక్షణా విధానాలను పరిశీలించి అభినందించారు. ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ డంపర్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ, జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు రాష్ట్ర ఖనిజ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, సహజ వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు కొత్త గుర్తింపు లభించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: డీఈఓ సుధాకర్



**తుగ్గలి, జూన్ 24 ( ప్రభామనం న్యూస్):** తుగ్గలి మైయిన్ ప్రాథమిక పాఠశాలను భవిత సెంటర్ ను కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) సుధాకర్ సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిలు, బోధనా విధానాలను పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న సంసిద్ధత కార్యక్రమాలు, వర్క్ బుక్స్ నిర్వహణ, విద్యార్థుల ప్రగతి వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడికి తరగతికి అనుగుణంగా కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని సూచించారు. చిన్నారుల్లో పునాది స్థాయి అభ్యసన సామర్థ్యాలు బలపడేలా ప్రతిరోజూ సంసిద్ధత కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేయాలని తెలిపారు.విద్యార్థులకు అందించిన వర్క్ పుస్తకాల్లో ప్రతిరోజూ అభ్యాస కార్యక్రమాలు చేయించాలని, వాటిని ఉపాధ్యాయులు పరిశీలించి తప్పనిసరిగా సంతకం చేయాలని ఆదేశించారు. పిల్లల అభ్యసనలో వెనుకబడిన అంశాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని సూచించారు.పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు, సీఆర్పీలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమాల అమలును పరిశీలించేందుకు జులై నెలలో మరోసారి పాఠశాలను సందర్శిస్తానని డీఈఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ ఎన్.బి. లోకరాజు, ప్రధానోపాధ్యాయులు రామానాయుడు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు, భవిత కేంద్రం టీచర్లు కావ్య, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ స్వర్ణభవిష్యత్తుకు శ్రీకారం... జొన్నగిరి గనుల వద్ద సీఎం చంద్రబాబు పర్యటన

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన టీడీపీ నేత మిద్దె వెంకటేష్



**తుగ్గలి, జూన్ 24 ( ప్రభామనం న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి బంగారు గనుల ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి టీడీపీ నాయకుడు మిద్దె వెంకటేష్ ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిశారు. జొన్నగిరి ప్రాంతంలో కొనసాగుతున్న బంగారు గనుల తవ్వకాల పురోగతి, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలు, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధిలో గనుల రంగం కీలక పాత్ర పోషిస్తుందని, జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిద్దె వెంకటేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని అన్నారు. జొన్నగిరి బంగారు గనుల ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్సైంజ్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు

విద్యార్థులకు డ్రగ్స్ గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ శాఖ ఎక్సైజ్ ఎస్ఐ బి. కార్తీక్ సాగర్




**కోసిగి,జూన్,24,ప్రభ మనం,న్యూస్:** మండల కేంద్రమైనా కోసిగిలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, డీఈఓ సుధీర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం జడ్పీహెచ్ బాయ్స్ హైస్కూల్లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్ఐ బి. కార్తీక్ సాగర్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇందులో హెచ్ఎం ఎం.శ్రీనివాసులు, సిబ్బంది వెంకట్ రెడ్డి, శ్రీదేవి,సుభాన్ సింగ్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## లీచీ ఇలా తిన్నారంటే అసలుకే ఎసరు ఖాయం..! ఖాళీ కడుపుతో అస్సలొద్దు..







అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.

1 / 5

లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

2 / 5

లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.




3 / 5

చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు. చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు.

4 / 5

లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లీచీల కంటే ఎక్కువ తినకూడదు. లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లీచీల కంటే ఎక్కువ తినకూడదు.

## దేశంలోకి కరోనా కొత్త వేరియంట్.. లక్షణాలను గుర్తించడం ఎలా?




దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. ఇటీవలే సింగపూర్, హాంకాంగ్‌లో కేసులు నమోదు కాగా.. తాజాగా భారత్‌లో కూడా ఈ కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా ముంబై, చెన్నై, కర్ణాటక, అహ్మదాబాద్ నగరాల్లో కేసులు నమోదవుతున్నాయి. ప్రస్తుతం మహారాష్ట్రంలో 45, కర్నాటకలో 35, ఢిల్లీలో 27 కరోనా యాక్టివ్ కేసులున్నాయి. దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. వీటితో పాటు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.5 అనే వేరియంట్స్ కూడా వ్యాప్తి చెందుతున్నట్టు కొన్ని నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో ఈ కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగుతున్నట్లు సమాచారం. దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. వీటితో పాటు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.5 అనే వేరియంట్స్ కూడా వ్యాప్తి చెందుతున్నట్టు కొన్ని నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో ఈ కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగుతున్నట్లు సమాచారం.

1 / 5

ఈ కరోనా కొత్త వేరియంట్ పెరుగుదలకు ప్రధాన కారణాలు చూసుకుంటే ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, ఈ కొత్త వెరియంట్‌కు అధిక వ్యాప్తి సామర్థ్యం కలిగి ఉండటం. ఈ రెండు కారణాల వల్ల ఈ కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ కరోనా కొత్త వేరియంట్ పెరుగుదలకు ప్రధాన కారణాలు చూసుకుంటే ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, ఈ కొత్త వెరియంట్‌కు అధిక వ్యాప్తి సామర్థ్యం కలిగి ఉండటం. ఈ రెండు కారణాల వల్ల ఈ కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి.

2 / 5

ఈ కరోనా కొత్త వేరియంట్ లక్షణాలనాలు కూడా ఇంతకుముందు వచ్చిన ఒమిక్రాన్ లక్షణాల మాదిరే ఉన్నాయి. ప్రధానంగా గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి లక్షణాలుగా కనిపిస్తాయి. అయితే, ఇంతకు ముందు కరోలా లక్షణాలైన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్లలో అంతలా గా కనిపించట్లేదని వైద్యులు చెబుతున్నారు. ఈ కరోనా కొత్త వేరియంట్ లక్షణాలనాలు కూడా ఇంతకుముందు వచ్చిన ఒమిక్రాన్ లక్షణాల మాదిరే ఉన్నాయి. ప్రధానంగా గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి లక్షణాలుగా కనిపిస్తాయి. అయితే, ఇంతకు ముందు కరోలా లక్షణాలైన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్లలో అంతలా గా కనిపించట్లేదని వైద్యులు చెబుతున్నారు.

3 / 5

అయితే ఈకొత్త వేరియంట్ ప్రధానంగా శ్వాసకోశపైనే ఎక్కువ ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇకి కూడా సీజనల్ ఫ్లూ వ్యాదుల మాదిరే వస్తూ పోతూ ఉంటాయని.. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇది మనపై ఎక్కువ ప్రభావం చూపదని చెబుతున్నారు. అయితే ఈకొత్త వేరియంట్ ప్రధానంగా శ్వాసకోశపైనే ఎక్కువ ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇకి కూడా సీజనల్ ఫ్లూ వ్యాదుల మాదిరే వస్తూ పోతూ ఉంటాయని.. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇది మనపై ఎక్కువ ప్రభావం చూపదని చెబుతున్నారు.

4 / 5

అయితే ప్రజలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తులు తీసుకోవడం ముఖ్యం అంటున్నారు వైద్య నిపుణులు

ముఖ్యంగా, రద్దీ ప్రదేశాలు, ఇండోర్ ప్రదేశాల్లో మాస్కులు పెట్టుకోవడం, చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం, సానీటైజర్లు వాడటం వంటివి పాటించాలంటున్నారు. అనారోగ్యంగా అనిపిస్తే కచ్చితంగా వైద్య సలహా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు ఉంటే బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ప్రజలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తులు తీసుకోవడం ముఖ్యం అంటున్నారు వైద్య నిపుణులు ముఖ్యంగా, రద్దీ ప్రదేశాలు, ఇండోర్ ప్రదేశాల్లో మాస్కులు పెట్టుకోవడం, చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం, సానీటైజర్లు వాడటం వంటివి పాటించాలంటున్నారు. అనారోగ్యంగా అనిపిస్తే కచ్చితంగా వైద్య సలహా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు ఉంటే బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## న్యాచురల్ బ్రహ్మాస్త్రం.. చిన్న ముక్క తిన్నా చాలు.. చింతలేకుండా జీవించొచ్చట..



అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. ఇంకా అల్లం నీటిని త్రాగడం లేదా హెర్బల్ టీ, మామూలు టీతో రెగ్యులర్ గా తీసుకోవచ్చు.. వాస్తవానికి మసాలా దినుసు అల్లం మన వంటగదిలో ఒక ముఖ్యమైన భాగం.. అల్లం సహాయంతో అనేక రకాల వంటకాల రుచిని పెంచవచ్చు.. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.. శరీరాన్ని రిపేర్ చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు వివరిస్తున్నారు. అల్లం తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయి..? ఆయర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ కథనంలో తెలుసుకోండి..

**అల్లంలో ఎన్నో పోషకాలు..**

అల్లంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అల్లంలో జింజెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాల మంది.. దీంతోపాటు విటమిన్ బి3, విటమిన్ బి6, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫోలేట్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, నియాసిన్ వంటి పోషకాలు కూడా ఉన్నాయి..

**అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలివే..**

1. అల్లంలో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.. దీని కారణంగా జీర్ణక్రియ ప్రక్రియ సజావుగా సాగడంతోపాటు.. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది.

2. అల్లం విటమిన్ సి కి మంచి మూలం.. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది.

3. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి.

4. అల్లం క్రమంగా తినడం వల్ల.. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.

5. అల్లం వేడిని ఉత్పత్తి చేసి.. జలుబు, దగ్గును నివారించడంలో సహాయపడుతుంది.

6. అల్లం రెగ్యులర్ గా తీసుకోవడం మంచిది.. ఇది మధుమేహ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.

7. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్ రోగులకు ఉపశమనం కలిగిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

8. అల్లం తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వంటి మానసిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

9. ఉదయాన్నే అల్లం లేదా అల్లం నీటిని తీసుకోవడం చాలా మంచిది

10. అయితే.. అల్లం ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు.. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే.. అల్లం తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించండి..

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com